క్లుప్తంగా

తహసీల్దార్‌గా బాబ్జీప్రసాద్ బాధ్యతల స్వీకరణ

నేలకొండపల్లి: స్థానిక తహసీల్దార్‌గా జె.బాబ్జీప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ ఎస్.శ్వేత సెలవులపై వెళ్లటంతో కల్లూరు డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న బాబ్జీ ప్రసాద్‌కు నేలకొండపల్లి తహసీల్దార్‌గా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.

అన్నప్రసాదానికి రూ.50 వేలు వితరణ

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడు గ్రామంలో అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాద నిమిత్తం జాస్తి కన్నయ్య గురువారం రూ.50 వేలు వితరణగా అందించారు. కన్నయ్య గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయానికి సందర్శించగా ఆలయంలో ఉన్న భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి నర్సింహారావు, శివ, మంద గోపి, మధు, భద్రు, సురేష్, రామారావు, సోమయ్య, మాటేటి శ్రీను, వినయ్, శ్యామ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి: మండలంలోని ముచ్చర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల, జాస్తిపల్లి, సాతానిగూడెం, మద్దులపల్లి, బాసిత్‌నగర్ గ్రామాలకు గృహ, వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీలైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా అవుతున్నట్లు తెలిపారు. ప్రజలు, రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు

తిరుమలాయపాలెం: మండలంలోని ఇస్లావత్ తండాలో ఇస్లావత్ రాజేందర్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఇస్లావత్‌తండాలో బుధవారం రాత్రి నగేష్ అనే వ్యక్తి రాజేందర్ కోళ్లఫాం ట్రాన్స్‌ఫార్మర్ వైరు తొలగించి బైక్, ఫ్యాన్‌ని ధ్వంసం చేసి రాజేందర్‌పై దాడికి పాల్పడ్డాడు. రాజేందర్‌ని స్వంతంత్ర అభ్యర్థిగా వేసిన నామినేషన్‌ని ఉపసంహరించుకోవాలని బెదిరించాడు. రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వరపురం వ్యవసాయ విస్తీరణాధికారి సాయి నిఖిల సూచించారు. మండలంలోని మోటాపురంలో గురువారం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దళారులను ఆశ్రయించి నష్టపోకుండా మద్దతు ధర పొందేందుకు కేంద్రాల వద్ద ధాన్యం విక్రయించుకోవాలని, ఏ గ్రేడ్-రూ.2,203, కామన్ రకం రూ.2,183 ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, బ్యాంక్ ఖాతా పుస్తకంను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటాపురం సొసైటీ సీఈఓ వి.రంగారావు, సతీష్, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	జపాన్, జిగర్‌తండా డబుల్ ఎక్స్
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	జపాన్
ఆదిత్య	మా ఊరి పొలిమేర 2
శ్రీనివాస	జిగర్‌తండా డబుల్ ఎక్స్

– ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	36	బచ్చలికూర	2
వంకాయ	18		10
బెండకాయ	18	పాలకూర	3
పచ్చిమిర్చి	34		20
కాకర	28	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	26	తోటకూర	2
దొండ	14		10
పొట్లకాయ	26	గోంగూర	2
చిక్కుడు	46		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	18		10
క్యాలీఫ్లవర్	24	కొత్తిమీర	1
ఆలుగడ్డ	20		20
చామగడ్డ	36	పుదీన	1
క్యారెట్	36		20
క్యాప్సికం	30		

-ఖమ్మం వ్యవసాయం





నగరంలోని యూనివర్సిటీ పీజీ కళాశాల గోడలపై వేసిన పెయింటింగ్‌లు

అవగాహన అదుర్స్..

- ఓటు వేసే విధానం, సీ–విజిల్ యాప్‌లపై విస్తృత ప్రచారం
- ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్‌లతో దర్శనం
- దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు తెలిపేలా పెయింటింగ్
- ఆసక్తిగా తిలకిస్తూ.. అవగాహన పెంచుకుంటున్న జనాలు

శాసనసభ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఓటువేసే విధానం, సీ–విజిల్ యాప్‌పై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో సైతం ఓటు నమోదు, సీ–విజిల్ యాప్‌ను తెలియజేసేలా ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్‌లు అందరినీ ఆకట్టుకోవడంతో ఆసక్తిగా తిలకిస్తున్నారు. అదేవిధంగా దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పోలింగ్ తేదీ వివరాలు తెలిపేలా పలు ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ దృశ్యాలను 'సాక్షి' తన కెమెరాలో ఇలా బంధించింది.

– ఖమ్మం సహకారనగర్



పోలింగ్ తేదీని తెలిపేలా వాల్ పెయింటింగ్



పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ..



సీ–విజిల్ యాప్‌పై రఘునాథపాలెం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

బీఆర్‌ఎస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి



కామేపల్లి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

కామేపల్లి: బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతీ బీఆర్‌ఎస్ కార్యకర్త సైనికులుగా పని చేయాలని బీఆర్‌ఎస్ ఇల్లెందు అభ్యర్థి బానోత్ హరిప్రియనాయక్. మండలంలోని కెప్టెన్‌బంజర గ్రామానికి చెందిన గుంపెనపల్లి రాంమూర్తితో పాటు 25 కుటుంబాలు సర్పంచ్ గుంపెనపల్లి అనంతరాములు, ఎంపీటీసీ మల్లెంపాటి నరసింహారావు ఆధ్వర్యాన ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ బీఆర్‌ఎస్‌నే గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు మాయమాటలు నమ్మొద్దన్నారు. నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు, బత్తుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: ముచ్చటగా మూడో సారి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలంటూ గురువారం ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దినేని వెంకటరమణ మండల కేంద్రంలో ఇంటింట ప్రచారం చేశారు. ఉపసర్పంచ్ కుందేసాహేబ్, వెంకటయ్య, నంద్యానాయక్, బాషా ఉన్నారు.

కందాళ కుమార్తె ప్రచారం..

కూసుమంచి: పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి మండలంలోని గోరీలపాడుతండాలో విజయం కోరుతూ ఆయన కుమార్తె దీపిక ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ సరస్వతీ, చాట్ల పరుశురాం, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఆలీ, నాయకులు శ్రీనివాస్ నాయక్, జీవన్‌లాల్, బోటూ, సైదిబాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపాలెంలో..



కూసుమంచి: ఎమ్మెల్యే కుమార్తె దీపిక ప్రచారం..

వర్గీకరణ చేస్తేనే రాష్ట్రానికి రావాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణ చేసిన తరువాతనే ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలోని మాదిగల విశ్వరూప సభకు రావాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడగా జిల్లా అధ్యక్షుడు దూపెల్లి శ్రీను, ఉపాధ్యక్షుడు వీరస్వామి, నాయకులు వెంకన్న, నరేష్, వెంకయ్యబాబు, అంకా వెంకన్న, ముత్తయ్య, కొండపల్లి మధు, ప్రకాష్‌బాబు, కోటేశ్వరరావు, వెంకట్ నారాయణ, సతీష్ పాల్గొన్నారు.

అమరవీరుల వారోత్సవాలు

రఘునాథపాలెం: అమరవీరుల వారోత్సవాల్లో భాగాంగా గురువారం రఘునాథపాలెం మండలం రాంక్యా తండాలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి కె.లోతు లక్ష్మణ్, నాయకులు కె.లోతు పాపారావు, ధరావతు లక్ష్మణ్, వెంకన్న, పీఐఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్, రమేష్, చంటి, బావ్‌సింగ్, శ్రీను, శంకర్, వసు, శివ లాల్, తదితరులు పాల్గొన్నారు .

ఐటీ దాడులను నిరసిస్తూ రాస్తారోకో



నేలకొండపల్లి: రాస్తారోకో చేస్తున్న నాయకులు



తిరుమలాయపాలెం: కొవ్వొత్తులతో ర్యాలీ..

నేలకొండపల్లి: పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై కక్ష పూరితంగా ఐటీ దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైశా శంకర్, కోనేరు కిషోర్, నిమ్మగడ్డ నగేష్, అనంతు సత్యనారాయణ, చిదుముల జానారెడ్డి, మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, నరేష్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఇతర సంస్థలపై ఐటీ అధికారులు రాజకీయ కక్షతోనే దాడులు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ మండల కాంగ్రెస్ కార్యకర్తలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. పార్టీ మండలాధ్యక్షులు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, రామసహాయం అరవిందరెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, జోగులపాడు సర్పంచ్ నల్లబెల్లి లింగన్న, ఎంపీటీసీ గోల్ల రేణుక లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి: పొంగులేటి ఇంటిపై ఐటీ దాడులు చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి అన్నారు. గురువారం కొత్తలింగాలలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కటే అని ప్రజలకు అర్థం అయిందని, మోదీ, కేసీఆర్‌కు ప్రజలే సరైన గుణపాఠం చెప్తారన్నారు.

పాలేరులో చెల్లని రూపాయి..

ఖమ్మంలో చెల్లుతుందా..?

- మంత్రి, ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్/ ఖమ్మంఅర్బన్: పాలేరులో చెల్లని రూపాయి ఖమ్మంలో చెల్లుతుందా, ఇక్కడ ఓడిస్తే పాలేరు పోయిన వ్యక్తి మళ్లీ ఏ మోహం పెట్టుకొని వచ్చారని రాష్ట్ర మంత్రి, ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రశ్నించారు. గురువారం నగరంలోని పలు డివిజన్లలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. తాను చేసిన అభివృద్ధిని నేనే చేశానని కాంగ్రెస్ అభ్యర్థి చెప్పుకుంటున్నారని విమర్శించారు. పోటీ చేసిన ప్రతీ సారి పక్క చూపులు చూసే వ్యక్తి తుమ్మల అన్నారు. ఇన్ని రోజులు ఖమ్మంలో కనిపించని వ్యక్తి ఇప్పుడు ఇక్కడకు వచ్చి ఏదో చేస్తానని చెప్పుకుంటున్నారన్నారు. తనకు వచ్చిన మంత్రి పదవిని పూర్తిగా ప్రజల కోసమే వినియోగించానన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. పంట కాల్వలను మురికి కూపంగా చేసిన వారికి ఓటు వేస్తారా.. మురికి కాల్వను నందనవనంగా చేసిన తనకు ఓటు వేస్తారా నిర్ణయించుకోవాలన్నారు. నగరంలో దాదాపు 11 కిలోమీటర్ల మేరా మురుగు పారుతున్న గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి ఉరికనే జరగలేదని, సైకిల్‌పై నిత్యం తిరుగుతూ రూ.100 కోట్ల నిధులు తెచ్చుకుని నిరంతర పర్యవేక్షణ చేయడం వల్లే బాగుపడిందన్నారు. అధికారులను, సిబ్బందిని వెంట పెట్టుకుని ఐదేళ్ల శ్రమ పడి కష్టం చేస్తే ఖమ్మం నేడు సుందరీకరణ అయిందని, రాత్రికి రాత్రి జరిగింది కాదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ తీసుకురావడం ద్వారా నేడు దోమలు, పందులు, ఇతర కీటకాల బెడద నుండి విముక్తి పొంది త్రీటౌన్ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల ఎన్నికల సమన్వయకర్త ఆర్‌జేసీ కృష్ణ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కొప్పెర నర్సింహారావు, రఘు, మెంతుల శ్రీశైలం, యర్ర అప్పారావు, అమరగాని వెంకన్న, ధనాల కొండయ్య, కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, గడ్డపనేని సాంబశివరావు, పారా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వర్లు, జక్కుల లక్ష్మయ్య, డోకుపర్తి సుబ్బారావు, వెంకట రమణ, జానిమియా, గాదే అనిల్ కుమార్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

గాంధీ నడిచిన నేలలో అరాచక పాలన

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల

ఖమ్మంవన్‌టౌన్/ ఖమ్మంఅర్బన్: కాంగ్రెస్ గెలుపే అభివృద్ధికి నాంది అని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం పలు డివిజన్లలో రోడ్‌షోలు, ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొని మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మాగాంధీ నడయాడిన నేలలో కొంత మంది అప్రజాస్వామికంగా వ్యాపారస్తులను బెదిరించి షాపులు బంద్ చేయించారన్నారు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత ఆరాచక, అవినీతిపాలన చూడలేదన్నారు. తాను ఏనాడూ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో కానీ, ఏ వ్యాపారాలలో వేలు పెట్టలేదన్నారు. తాను బెదిరించారని నిరూపిస్తే మహాత్మా గాంధీ సాక్షిగా రాజకీయాలను నుండి వైదొలుగుతానన్నారు. ప్రశాంత ఖమ్మమే లక్ష్యంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమ్మలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, సాధు రమేష్‌రెడ్డి, చావా నారాయణరావు, బాలగంగాధర తిలక్, దీపక్‌చౌదరి, తుంపా క్రిష్ణమోహన్, తుమ్మల యుగంధర్, కోసూరి రమేష్‌గౌడ్, రుడావత్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వరరావు

సీపీఐ మద్దతు కోరిన తుమ్మల

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పనిచేయడం చారిత్రక అవసరమని మాజీ మంత్రి, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయానికి తుమ్మల వెళ్లి ఆ పార్టీ మద్దతు కోరి పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. సమాజ శ్రేయస్సుకు బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పుకోసం పని చేస్తున్న కమ్యూనిస్టులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో అవగాహన కుదుర్చుకోవడం సంతోషకరమన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ... పార్టీల ఒప్పందాల మేరకు కలిసి పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌ఎడ్డి, యర్రా బాబు, కొండపర్తి గోవిందరావు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, పోటు కళావతి పాల్గొన్నారు.

జనసేన అభ్యర్థికి బీఫాం అందజేత



బీఫాం అందుకుంటున్న రామకృష్ణ

ఖమ్మం రాపర్తినగర్: ఖమ్మం అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి మిరియాల రామకృష్ణకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బుధవారం రాత్రి బిఫాం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ పవన్‌కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మృతి

కామేపల్లి: మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మందుల ప్రభాకర్(44) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు కూమారైలున్నారు. ఆయన మృతిపై ఎమ్మార్పీఎస్ నాయకులు సంతాపం తెలిపారు.

ఆరు గ్యారంటీలపై ఇంటింటి ప్రచారం

ఖమ్మంవన్‌టౌన్: తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరింత అభివృద్ధి చేసుకోవాలని మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు బొట్టుపెడుతూ ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. నగరంలోని 13వ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను ప్రతి మహిళకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఏలూరి రవికుమార్, కట్టేకోల నాగలక్ష్మీ, ప్రమీల, సఫియా, వరలక్ష్మీ, నాగమణి, మంగతాయారు, డేవిడ్,రహీం తదితరులున్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆరో రోజు నామినేషన్ల జోరు..

ఖమ్మంలో 12, పాలేరులో 16 దాఖలు

నామినేషన్ల జోరు ఆరోరోజు గురువారం కొనసాగింది. ఈ మేరకు ఖమ్మం నియోజకవర్గంలో 12, పాలేరులో 16 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు తెలిపారు.

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గ సీపీఎం అభ్యర్థిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మంనగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో బహిరంగ సభలో పాల్గొన్న వీరభద్రం సీపీఎం నాయకులు, కార్యకర్తలతో తరలి వచ్చి ఆర్‌ఓ రాజేశ్వరికి నామినేషన్ అందించారు. అదే విధంగా కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోసెట్ నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి తరపున ఆయన అనుచరులు రెండో నామినేషన్ సెట్ వేశారు. బీజేపీ నుండి నున్నా రవికుమార్ మరో సెట్ వేశారు. యుగ తులసి పార్టీ తరపున సోలిపురం జయచంద్రారెడ్డి, సకల జనుల పార్టీ తరపున పి. రాంమూర్తిలు నామినేషన్ వేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా షేక్ సిరాజుద్దీన్, మందా సంజీవరావు, వాంకుడోత్ తిరుపతినాయక్, భైరవబొట్ల శ్రీనివాస్, నెల్లూరి అచ్చుతరావు, మట్టి. ప్రసాద్‌లు నామినేషన్‌లు వేశారు.



నామినేషన్‌కు ర్యాలీగా తరలివెళ్తున్న పొంగులేటి, నాయకులు, కార్యకర్తలు

పొంగులేటి నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్, సీపీఐ శ్రేణులు

పాలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి గురువారం రిటర్నింగ్ అధికారి రాజేశ్వరికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్, సీపీఐ శ్రేణులు భారీ ఎత్తున హాజరయ్యాయి. ఖమ్మం రూరల్ ఏసీపీ ఆధ్వర్యాన బందోబస్తు నిర్వహించారు. ఖమ్మంలోని తన నివాసం నుంచి భారీ ర్యాలీగా ఖమ్మం రూరల్ తహసీల్‌కు చేరుకుని నామినేషన్ సమర్పించాక పొంగులేటి మీడియాతో మాట్లాడారు. నాయకులు రాయల నాగేశ్వరరావు, రామసహాయం వెంకటరెడ్డి, కన్నేటి వెంకన్న, నరేష్‌రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, బోడా వెంకన్న, గోపాల్ రావు, సురేష్ పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం శాసనసభ స్థానానికి జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం 12 నామినేషన్లు దాఖలయ్యాయి. సీపీఎం అభ్యర్థిగా యర్రా శ్రీకాంత్, బహుజన ముక్తి పార్టీ అభ్యర్థి నజీమా బేగం, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా శ్రీనివాసరావు అయితగాని, బహుజన లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా లక్కి కృష్ణారావు, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా సునిల్ ఎచ్చు, బహుజన లెఫ్ట్ ఆర్టీ అభ్యర్థిగా మిట్టకోల దినేష్, స్వాతంత్ర అభ్యర్థులుగా రైస్ అన్వర్, షేక్ జమీల్, అంతోని సురేష్, మిర్యాల రామకృష్ణ, ఇనుపనూరి దుర్గ, ఎల్లంటి కోటయ్యలు తమ నామినేషన్లను ఆర్‌వో ఆదర్శ్ సురభికి అందజేశారు.

రఘునాథపాలెం: మండల కేంద్రానికి చెందిన ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకుడు అంతోని సురేశ్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామారావు తదితరులు ఉన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: నామినేషన్ అందజేస్తున్న సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్

హరిప్రియ నామినేషన్‌కు తరలిన నాయకులు

కామేపల్లి: ఇల్లెందు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియనాయక్ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా మోటర్ సైకిల్ ర్యాలీగా తరలివెళ్లారు. ధనియాకుల హన్మంతరావు, బోడేపూడి వీరప్రతాప్, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, ఆంతోటి అచ్చయ్య, కొనకంచి శంకర్, సామా మోహన్‌రెడ్డి, కేశోత్ భాస్కర్, జర్పుల భగవాన్, మూడ్ శ్రీను, కృష్ణారెడ్డి, మల్లెంపాటి నర్సింహారావు, శ్రీనివాసరావు, రాయల చిన్న వెంకటేశ్వర్లు, హరి, శేషగిరి పాల్గొన్నారు.

ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జెడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్ ఇల్లెందులో నామినేషన్ వేయగా మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.